

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) 2026

## ప్రవాసాంధ్రులకు ముఖ్య విజ్ఞప్తి

త్వరపడండి! ఓటర్ లిస్ట్‌లో మీ పేరు నమోదు చేసుకోండి / ధృవీకరించుకోండి.
ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) ప్రవాసాంధ్రులకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

- ఎలక్షన్ కమిషన్ **15 జూన్ 2026 నుంచి 14 జూలై 2026 వరకు** Special Intensive Revision (SIR) నిర్వహిస్తోంది. ఈ సమయంలో Booth Level Officers (BLOs) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాన్ని రెండు కాపీలు అందజేస్తారు.
- 2002 ఓటర్ లిస్టులో ఉన్న మీ ఓటు లేదా మీ కుటుంబ పెద్దల వివరాలతో పాటు, మీ ప్రస్తుత వివరాలను కూడా పొందుపరచాలి.
- ఎన్యూమరేషన్ ఫారంలోని వివరాలను పూర్తి చేసి, గడువులోగా ఒక కాపీని BLO గారికి అందజేసి, రెండో కాపీపై సంతకం తీసుకోవాలి.

# ముఖ్య సూచనలు

- ముందుగా 2002 ఓటర్ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో చెక్ చేయండి
- పేరు ఉంటే, ఆ వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నమోదు చేయండి
- పేరు లేకపోతే,  మీ తల్లిదండ్రులు / తాతయ్య / నానమ్మల ఓటర్ వివరాలు ఇవ్వాలి
- విదేశాల్లో ఉంటే, మీ కుటుంబ సభ్యులు మీ తరపున ఫారం నింపి మీ సంతకంతో బిఎల్ఓకి అందచేయవచ్చును.
- ఎన్యూమరేషన్ ఫారంను ఆన్‌లైన్‌లో కూడా సమర్పించవచ్చు (voters.eci.gov.in)

## గమనించండి

ఆన్‌లైన్ నమోదుకు ఈ క్రింది అంశాలు తప్పనిసరి:

**1. Mobile Number Linking**

మీ EPIC కు మొబైల్ నంబర్ లింక్ అయి ఉండాలి.

**2. Aadhaar & Voter Name Match**

ఆధార్ మరియు Voter IDలో పేరు ఒకేలా ఉండాలి.



N₹T
AP Non Resident Telugu Society

# SIR
# ముఖ్య తేదీలు

- జూన్ 15 – జూలై 14 : BLOల ద్వారా ఇంటింటి సర్వే
- జూలై 14 లోపు : పోలింగ్ బూత్‌ల సర్దుబాటు
- జూలై 21 : ముసాయిదా ఓటరు జాబితా విడుదల
- జూలై 21 – ఆగస్టు 20 : క్లెయిమ్స్ & అభ్యంతరాల స్వీకరణ
- జూలై 21 – సెప్టెంబర్ 18 : క్లెయిమ్స్ & అభ్యంతరాల పరిష్కారం
- సెప్టెంబర్ 22 : తుది ఓటర్ల జాబితా ప్రచురణ



# మీ ప్రస్తుత ఓటు వివరాలను ఎలా తెలుసుకోవాలి?

CEO Andhra వెబ్‌సైట్ లేదా ECI పోర్టల్ ద్వారా
మీ ప్రస్తుత ఓటు వివరాలను తెలుసుకోవచ్చు.

1. Ceoandhra.nic.in వెబ్‌సైట్‌కి వెళ్లండి
2. “Search Your Name in Voter List” పై క్లిక్ చేయండి
3. EPIC Number / Mobile Number / ఇతర వివరాలతో సెర్చ్ చేయండి



# 2002 ఓటర్ వివరాలు

# ఎలా తెలుసుకోవాలి?

మీకు 2002లో ఓటు ఉంటే,
అది మీ నియోజకవర్గంలోని ఏ బూత్‌లో నమోదై ఉందో తెలుసుకోవాలి.

### వివరాలు తెలుసుకోవడానికి:

1. CEO Andhra Pradesh వెబ్‌సైట్‌కి వెళ్లండి
2. Voter Services పై క్లిక్ చేయండి
3. voters.eci.gov.in ఓపెన్ అవుతుంది
4. “Search Your Name in Last SIR” పై క్లిక్ చేయండి

### లేదా ఈ క్రమంలో వెళ్ళండి:

Click Electoral Rolls → SIR 2002 → District → Constituency → Booth Number

### దీని ద్వారా ఈ వివరాలు తెలుసుకోవచ్చు:

1. 2002 ఓటర్ల జాబితా వివరాలు
2. నియోజకవర్గం పేరు / నంబర్
3. బూత్ నంబర్ / పార్ట్ నంబర్
4. వరుస సంఖ్య (Serial Number)

# మీకు / మీ బంధువులకు ఎవరికీ 2002 జాబితాలో ఓటు లేకపోతే?

ఆ వివరాలు లేకపోయినా మీరు ఎన్యూమరేషన్  ఫారంను BLOకు సమర్పించవచ్చు.



- మీ పేరు డ్రాఫ్టు ఓటరు జాబితాలో ప్రకటించిన తరవాత మీకు నోటీసు ఇస్తారు.
- ఎన్నికల సంఘం చెప్పిన 12 పత్రాలలో కొన్ని (ముఖ్యంగా ఆధార్ , 10 తరగతి సర్టిఫికెట్)నోటీసులో చెప్పిన ఆఫీస్ కు హాజరయి సమర్పించాలి.
- మీ తరపున బంధువులు /  BLA (పార్టీ ప్రతినిధి) హాజరు కావచ్చును.
- మీ జనన స్థలం లేదా జనన తేదీని సరైన ఆధారాలతో నిర్ధారించగలిగితే, మీ ఓటు నమోదు చేయబడుతుంది.
- తిరస్కరించిన పక్షంలో మీరు జిల్లా కలెక్టర్ కు ఆపై రాష్ట్ర ఎన్నికల అధికారికి అప్పీల్ చేసుకోవచ్చును

# Form 6A కొత్త ఓటర్ల నమోదు

క్రొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు లేదా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించలేని NRIలు, ఫారం 6A ద్వారా నిర్దిష్ట సమయంలో BLO ద్వారా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

## ఫారం 6A కోసం అవసరమైన పత్రాలు

1. Passport Size Photo
2. Indian Passport
3. Valid Visa
4. Aadhaar Card
5. 10th Class Certificate

## పుట్టిన తేదీ ఆధారంగా సమర్పించాల్సిన పాత్రలు:

1. **జూలై 1987కి ముందు పుట్టినవారు**
   ఒక Self Proof Document సరిపోతుంది
2. **జూలై 1987 – 3 డిసెంబర్ 2004 మధ్య పుట్టినవారు**
   మీ డాక్యుమెంట్ + మీ తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరి పత్రం అవసరం
3. **డిసెంబర్ 2004 తర్వాత పుట్టినవారు**
   మీ డాక్యుమెంట్ + తల్లిదండ్రుల ఇద్దరి పత్రాలు తప్పనిసరి

# Form 8 సవరణలు / Voter ID సేవలు

## Form 8 ద్వారా చేయగల సవరణలు:

1. చిరునామా మార్పు నమోదు
2. పేరు / జనన తేదీ (DOB) / వయస్సు / లింగం సవరణ
3. Voter ID కార్డు పునఃప్రాప్తి (Replacement)
4. వికలాంగత వివరాల నమోదు






# APNRTS

# ప్రత్యేక సహాయ కేంద్రం



**Helpline Numbers**
+91 8500027678
+91 8500127678
+91 8500227678

**Email:**
helpline@apnrts.com

**Website**
https://apnrts.ap.gov.in

## ముఖ్య గమనిక

గడువు లోపు ఫారం సమర్పించకపోతే డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ రోల్ నుండి మీ పేరు తొలగించబడుతుంది.

## మీ ఓటు - మీ హక్కు, మీ బాధ్యత

ఈ సమాచారాన్ని ఇతర ప్రవాసాంధ్రులతో తప్పక పంచుకోండి.